నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

కమలాపూర్, జనవరి 18 : మండల కేంద్రంలో శుక్రవారం జరిగే డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును వినియోగించుకోవాలని ఉప్పల్ ట్రాన్స్‌కో ఏఈ సంపత్‌రెడ్డి సూచించారు. సదస్సుకు వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు తిరుమల్‌రావు, చరణ్‌దాస్, నరేందర్ హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు.

రేపు నల్లబెల్లిలో..

నల్లబెల్లి : మండలకేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ తిరుమల్ తెలిపారు. మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

22 నుంచి కేయూలో స్పోకెన్ ఇంగ్లిష్‌పై శిక్షణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 18 : కేయూ సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ టీచింగ్ (సీఈఎల్‌టీ) ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై 22 నుంచి 40 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు సీఈఎల్‌టీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ మేఘనారావు తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థులకు రూ.వెయ్యి, ఇతరులు రూ.1500 ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఇద్దరు ఎస్సైల బదిలీ

సుబేదారి, జనవరి 18 : వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ గురువారం సీపీ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండలో పనిచేస్తున్న రామారావు చెన్నారావుపేటకు బదిలీ కాగా, అక్కడ పని చేస్తున్న శ్రీనివాస్ హనుమకొండకు బదిలీ అయ్యారు.

ఈ-కేవైసీ చేయించుకోవాలి

సంగెం, జనవరి 18 : రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 31 వరకు ఈకేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ రాజ్‌కుమార్ కోరారు. లేకపోతే ప్రభుత్వ పథకాలు పొందడానికి అనర్హులని పేర్కొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

గిర్మాజీపేట, జనవరి 18: వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనట్లు డీఈవో వాసంతి తెలిపారు. శనివారం తల్లిదండ్రుల జాబితాను ఆయా పాఠశాలల్లోని నోటీసు బోర్డుల్లో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. 23 వరకు అభ్యంతరాల స్వీకరణ, 24న విద్యార్థుల తల్లిదండ్రుల తుది జాబితా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ నెల 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహించి ఫలితాలు వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.

మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

దామెర, జనవరి 18 : ఓగులాపురం సమీపంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల (పరకాల)లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. 5వ తరగతిలో మైనార్టీ, నాన్‌మైనార్టీలు, 6,7,8 తరగతులకు మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో అడ్మిషన్లకు ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పరిహారం జాప్యం కాకుండా చూడాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జనవరి 18 : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం జాప్యం కాకుండా చూడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో షెడ్యూల్డ్ క్యాస్ట్స్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు అందిన ఫిర్యాదుల పరిష్కారానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి నెల 30న గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలన్నారు. జిల్లాలో 2018 నుంచి ఇప్పటి వరకు 27 కేసులు విచారణలో ఉన్నాయని, పెండింగ్ ట్రయల్ కేసులు 2010 నుంచి ఇప్పటి వరకు 183 కేసులు ఉన్నాయని తెలిపారు. బాధితులకు రూ.10.45లక్షల పరిహారం అందించినట్లు చెప్పారు. జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డీసీపీ ఎంఏ బారి, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలె, ఆర్డీవో రమేశ్, ఏసీపీలు డేవిడ్ రాజ్, సతీశ్ బాబు, కిశోర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, శ్రీనివాసరావు, పల్లెపాడు దామోదర్, చుంచు రాజేందర్, నునావత్ జవహర్ లాల్, సింగారపు రవిప్రసాద్, రడపాక పరంజ్యోతి పాల్గొన్నారు.

20, 21న స్పెషల్ క్యాంపెయిన్ డే

సంక్షిప్త ఓటరు జాబితా సవరణలో భాగంగా ఈ నెల 20, 21వ తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బీఎల్‌వోలు సంబంధిత పోలింగ్ కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటారన్నారు. 1-1-2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు, ఇతర సవరణలు, పోలింగ్ కేంద్రాల మార్పునకు దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

6లోగా గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు చేసుకోవాలి

వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ల ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. 1.11.2020లోపు డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఓటరు నమోదు చేసుకొనేందుకు అర్హులన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంబంధిత నియోజకవర్గ పరిధిలోని ఓటరు ఐడీ తో పాటు ఆధార్ కార్డు, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ జతచేయాల్సి ఉంటుందని తెలిపారు.

యువత శిక్షణను వినియోగించుకోవాలి: కలెక్టర్

ఆలయ చిత్రాలను వీక్షిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, జనవరి 18: నాబార్డు ద్వారా అందించే జీవనోపాధుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను యువత వినియోగించుకోవాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. రంగశాయిపేటలో నాబార్డు ఆధ్వర్యంలో చేపట్టిన ఇత్తడి నగిసి కళాకారుల సహాయ నూతన ప్రాజెక్టు శ్రీకారానికి గురువారం కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నగిసి కళాకారులు తయారు చేసిన ప్రాచీన ఇత్తడి గృహోపకరణాలు, ఆలయాల చిత్రపటాలను వీక్షించారు. కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రాజెక్టుకు రూ.23,38,000 వ్యయంతో రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాబార్డు సీజీఎం సుశీల, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహ మూర్తి, సంస్థ చైర్మన్ హేమనలిని, సమస్త సొసైటీ అధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులు డైరీ ఆవిష్కరణ

వరంగల్ కలెక్టరేట్‌లో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం నూతన డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. డీఏవో ఉషాదయాళ్, వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ యాకయ్య, ప్రధాన కార్యదర్శి రాంనర్సయ్య, కోశాధికారి కృష్ణారెడ్డి, అధికారులు హరిప్రసాద్‌బాబు, శ్రీధర్, వీరభద్రం, సాగరిక, ప్రియ, సఫియ, లలిత, సారంగం పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 20న నిర్వహించనున్న పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వరంగల్, నర్సంపేట, వర్ధన్నపేటలో 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11.30 నుంచి 1.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, 2,082 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపు

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అధికారులు

వరంగల్/కరీమాబాద్, జనవరి 18 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు చెల్లిస్తామని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం ఆయన ఫోర్ట్‌రోడ్డులోని విద్యానగర్ కాలనీ, బృందావన్ కాలనీ, రంగశాయిపేటలోని సాయినగర్, నాగేంద్రనగర్, కరీమాబాద్, బండివారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. టెండర్ నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే బిల్లుల్లో కోత విధిస్తామన్నారు. కాగా, రంగశాయిపేటలో రోడ్డుపై నిర్మాణ వ్యర్థాలను వదిలేసిన గృహ యాజమానికి కమిషనర్ జరిమానా విధించారు. అలాగే, నాగేంద్ర నగర్‌లో నిర్మిస్తున్న బహుళ అంతస్తు నిర్మాణానికి అనుమతి ఉందా? లేదా? అని తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తడి, పొడి చెత్తను రోడ్డు పక్కన కాల్చకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈలు ముజామిల్, హబీబ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

వరంగల్ : టీయూఎఫ్ఐడీసీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికలు రూపొందించాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. భద్రకాళీ, వడ్డేపల్లి చెరువు నాలాలతో పాటు రిటైనింగ్ వాల్స్, డివిజన్ల పరిధిలో కల్వర్టులు, అంతర్గత రహదారులు, స్ట్రామ్ వాటర్ డ్రైన్లపై చర్చించారు. సమావేశంలో ఎస్ఈ కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి, డీఈ శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మరో నలుగురికి గాయాలు

శ్యాం సుందర్, రవి(ఫైల్)

కరీమాబాద్, జనవరి 18: బావుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని ఉర్సుకు చెందిన ఇద్దరు మరణించగా, నలుగురు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. ఉర్సుకు చెందిన ఆమంచ శ్యాంసుందర్(45) కుటుంబ సభ్యులతోపాటు తిమ్మాపూర్‌కు చెందిన రవి(40) రెండు రోజుల క్రితం వేములవాడకు ఆటో ట్రాలీలో వెళ్లారు. గురువారం తిరిగి వస్తుండగా బావుపేట క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీని కారు ఢీకొట్టింది. దీంతో శ్యాంసుందర్, రవి మృతి చెందగా, మరో నలుగురు గాయపడ్డారు. కాగా, వీరు ఎలక్ట్రికల్ నిర్వాహకులుగా స్థానికంగా సుపరిచితులు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రాయపర్తి, జనవరి 18 : ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన యువకుడు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడి బంధువుల కథనం ప్రకారం.. పర్వతగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన బేతి శోభ-వెంకటేశ్ కుమారుడు రాంచంరణ్(18) సంక్రాంతి సందర్భంగా తన అమ్మమ్మ గ్రామమైన కొలన్‌పల్లికి వచ్చి పెద్దమ్మ చిట్యాల కళావతి ఇంట్లో ఉన్నాడు. ఈ నెల 15న జడ్పీహెచ్ఎస్‌కు స్నేహితులతో కలిసి వెళ్లాడు. ఈ క్రమంలో పాఠశాల ఆవరణలో రాత్రి గ్రామంలోని పలువురు యువకులతో గొడవ జరిగింది. దీంతో రాంచరణ్‌ను వారు విచక్షణారహితంగా కొట్టారు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని నిమ్స్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంట్లో రూ.7 లక్షల నగదు చోరీ

నర్సంపేటరూరల్, జనవరి 18 : ఓ కుటుంబం జాతరకు వెళ్లొచ్చేసరికి ఇంట్లోని నగదు చోరీకి గురైన ఘటన నర్సంపేట పట్టణం సర్వాపురం శివారు టీచర్స్‌కాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. కాలనీకి చెందిన వ్యాపారి మొలుగూరి నాగేందర్-శిరీష దంపతులు జాతరల్లో జాయింట్ వీల్ ఏర్పాటు చేస్తుంటారు. ఇటీవల కొత్తకొండ జాతరలో జాయింట్ వీల్ ఏర్పాటు చేశారు. బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నాగేందర్ ఇంట్లో చొరబడ్డారు. బీరువాలో ఉన్న రూ.7 లక్షల నగదును అపహరించారు. గురువారం తెల్లవారుజామున జాతర నుంచి వచ్చిన నాగేందర్, శిరీషకు ఇంటి తలుపులు పగలగొట్టి కనిపించాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తీసి ఉండి, అందులోని నగదు కనిపించలేదు. సమాచారం అందుకున్న సీఐ సుంకరి రవికుమార్, ఎస్సై శీలం రవి, క్లూస్ టీంతో తనిఖీ చేశారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

29 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

నెక్కొండ, జనవరి 18: మండలకేంద్రంలో గురువారం 29 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై జానీబాషా తెలిపారు. నెక్కొండలోని చల్లా గోదాముల వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా కేసముద్రం నుంచి తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన డ్రైవర్ మోతె సాయితరుణ్‌ను విచారించగా, సిద్దిపేటకు చెందిన బాలయ్య ఆదేశాల మేరకు తాళ్లపూసపల్లి నుంచి కేసముద్రం మండలానికి వచ్చి నల్లా శ్రీధర్ వద్ద 29 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని మోతె సాయితరుణ్, బాలయ్య, నల్లా శ్రీధర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నగరంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

కాజీపేట రైల్వే స్టేషన్లలో తనిఖీ చేస్తున్న సిబ్బంది

సుబేదారి, జనవరి 18 : వరంగల్ కమిషనరేట్ బాంబు స్క్వాడ్ పోలీసులు నగరంలో గురువారం తనిఖీలు నిర్వహించారు. వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లు, వరంగల్, హనుమకొండ బస్‌స్టేషన్లలో తనిఖీలు చేశారు.

బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదు

- పార్టీ బలోపేతం కోసం క్రమశిక్షణతో పని చేస్తున్నా
- గుర్తింపునిచ్చిన పార్టీ అధినేత కేసీఆర్
- పార్టీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

నయీంనగర్, జనవరి 18: తాను పార్టీ మారుతున్నట్లు వచ్చే అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదని పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తన నివాస గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2012లో పీఆర్పీ పార్టీ విలీనం తర్వాత ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తాను బీఆర్ఎస్‌లో చేరినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి తాను క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేశానన్నారు. పనితీరును గుర్తించిన బీఆర్ఎస్ నేత కేసీఆర్ తనకు శాసన సభ్యుడిగా, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం తాను నిత్యం కృషి చేస్తున్నట్లు చెప్పారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేని కొంత మంది దద్దమ్మలు లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు నాగేశ్వరరావు, సునీల్, రజిత, శ్రీను, పాక్స్ చైర్మన్లు వనం రెడ్డి, హరిక్రిష్ణ, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు రజినికుమార్, పాక్స్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, శ్రీధర్, వినోద్, శ్రీను, భిక్షపతి, సుదర్శన్, రాజు, హరిష్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు ఎన్ఆర్ఐల కృషి

దామెర, జనవరి 18 : గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్యం అందించేందుకు ఎన్ఆర్ఐలు కృషి చేస్తున్నారని ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్ అన్నారు. గురువారం ల్యాదెళ్లలో రూరల్ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ జంధ్యం దివాకర్ (యూఎస్ఏ) సహకారంతో పేదలకు రొమ్ము, గర్భసంచి, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. పుస్తకమిత్రలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, పుస్తకాలు, డెంటల్ కిట్స్, బెంచీలు బహూకరించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వీఏ డైరెక్టర్ రజినీ(యూఎస్ఏ), రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచంద ర్‌రెడ్డి, డాక్టర్ మదన్‌మోహన్, సర్పంచ్ శ్రావణ్య, బత్తిని సుమన్, ఒమెగా బన్ను క్యాన్సర్ దవాఖాన వైద్యులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం

హనుమకొండ, జనవరి 18 : రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు 55వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసీమియా బాధితులను కాపాడేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేసిన శ్రీనివాస్ రావును రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్ అభినందించారు. కార్యక్రమలో కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, టీజీవో నేతలు జగన్మోహన్‌రావు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో కంటి వైద్య శిబిరం

హనుమకొండ, జనవరి 18 : బాలసముద్రంలోని సాయిబాబా మందిరంలో గురువారం మల్లికార్జున లేజర్ దవాఖాన ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 140 మందికి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సాయిబాబా మందిర కమిటీ చైర్మన్ హర గోపాల్ శర్మ, ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, డాక్టర్ సురేశ్‌కుమార్, రమేశ్, సిబ్బంది ప్రవీణ్, అక్బర్ పాల్గొన్నారు.

ప్రమాదకర లక్షణాలను గుర్తించి గర్భిణులకు సలహా ఇవ్వాలి

వరంగల్, జనవరి 18 : గర్భిణీల్లో ప్రమాదకర లక్షణాలను గుర్తించి సలహాలు ఇవ్వాలని ఏఎన్ఎంలకు డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా సూచించారు. గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్‌మెంట్ ప్రొటోకాల్స్‌పై ఏఎన్ఎంల శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదకర లక్షణాలను ముందస్తుగా గుర్తించి, చికిత్స అందిస్తే మాతా, శిశు మరణాలు తగ్గుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు ప్రవంతి, సంతోషిణి, ఉమాశ్రీ, మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, పద్మశ్రీ, చంద్రశేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లకు దిశా నిర్దేశం

నడికూడ, జనవరి 18 : పరకాల పురపాలక సంఘం 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నుల వసూళ్లపై కమిషనర్ శేషాంజనేయ స్వామి గురువారం సమావేశం నిర్వహించారు. 100 శాతం పన్నుల వసూలుకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ సిటీ, జనవరి 18 : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాఠశాల ఆర్జేడీ సత్యనారాయణరెడ్డికి గురువారం టీఎన్జీవోఎస్ నాయకులు విన్నవించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమన్న, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యుడు లక్ష్మీప్రసాద్, పాఠశాల విద్యాశాఖ ఫోరం అధ్యక్షుడు భరత్, కార్యదర్శి రాజేశ్వర్, సిటీ అధ్యక్షుడు ప్రణయ్, కార్యదర్శి పృథ్వీ పాల్గొన్నారు.

శరభ..శరభ

- వీరభద్ర నామస్మరణతో మార్మోగిన కొత్తకొండ
- అగ్నిగుండాలపై నడిచిన భక్తులు
- కన్నుల పండువగా శోభాయాత్ర
- ముగిసిన బ్రహ్మోత్సవాలు

నిప్పులపై నడుస్తున్న ముల్కనూరు ఎస్సై సాయిబాబు

శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

భీమదేవరపల్లి, జనవరి 18 : కొత్తకొండ బ్రహ్మోత్సవాల్లో వీరభద్రస్వామి నామస్మరణ ఆద్యంతం మార్మోగింది. గురువారం వేకువ జామున అగ్నిగుండాల కార్యక్రమం జరిగింది. భక్తులు శరభ-శరభ అంటూ కణకణ మండుతున్న నిప్పుకణికలపై నడిచారు. జంగమ పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అగ్నిగుండాల చుట్టూ ఉన్న కూష్మాండాల ఛేదనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆలయ ఈవో కిషన్‌రావు, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు నండ్రు సాయిబాబు, రాజ్‌కుమార్, అర్చకుడు రాజయ్య అగ్నిగుండాల్లో నడిచారు. రాత్రి పురవీధుల్లో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవమూర్తుల శోభాయాత్ర నిర్వహించారు. ఈ నెల 10న అట్టహాసంగా ప్రారంభమైన కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు శోభాయాత్రతో పరిసమాప్తమయ్యాయి. ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్ దూడల ప్రమీల, ఎంపీటీసీ యాటపోలు రాజమణి, ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, మాజీ చైర్మన్‌లు మాడిశెట్టి కుమారస్వామి, పిడిశెట్టి కనుకయ్య, చంద్రశేఖర్ గుప్తా, అర్చకులు మొగిళిపాలెం రాంబాబు, వీరభద్రయ్య, వినయ్‌శర్మ, రమేశ్, శ్రీకాంత్, సిబ్బంది సంజీవరెడ్డి, రామకృష్ణారావు, మల్లారెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కాశీబుగ్గ, జనవరి 18: తన ఓటమితో కుంగిపోవద్దని, బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడ